# మూడో బిడ్డతో శ్రీలీల



హీరోయిన్ శ్రీలీల మరోసారి గొప్ప మనసు చాటుకుంది. మరో పాపను దత్తత తీసుకుంది. టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి శ్రీలీల వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. రీసెంట్ గా కొన్ని నెలలు గ్యాప్ ఇచ్చిన ఈ బ్యూటీ.. పుష్ప2లో ఐటెం సాంగ్ తర్వాత మళ్లీ జోష్ పెంచేసింది. వరుసగా ఆఫర్లు రావడంతో ఫుల్ బిజీగా మారిపోయింది. ప్రస్తుతం తెలుగుతో పాటు బాలీవుడ్ లో కూడా సినిమా చేస్తోంది. ఇలా ఎంతో బిజీగా ఉండే శ్రీలీలకు భారీ ఫ్యాన్ బేస్ ఉంది. బ్యూటిఫుల్ గా ఉండే శ్రీలీల.. తన మనసు కూడా అంతే బ్యూటిఫుల్ అని ఎప్పటికప్పుడు నిరూపించుకుంటోంది. ఇప్పటికే ఇద్దరు పిల్లలను శ్రీలీల దత్తత తీసుకుంది. ఆమె గతేడాది ఓ ఆశ్రమంకు వెళ్లింది. అక్కడ దివ్యాంగులు అయిన గురు, శోభిత అనే ఇద్దరు అమ్మాయిలను దత్తత తీసుకుంది. ప్రస్తుతం వారి ఆలనా, పాలన అన్నీ శ్రీలీల చూసుకుంటోంది. తాజాగా మూడో పాపను దత్తత తీసుకుంది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టేసింది. ఇందులో పాపకు ముద్దు పెడుతూ దిగిన ఫొటోలను పంచుకుంది. మా ఫ్యామిలీలోకి మరొకరు వచ్చారు. మా హృదయాలను నింపేందుకు ఈ పాప వచ్చింది అంటూ రాసుకొచ్చింది శ్రీలీల. ఈ పోస్టు చూసిన వారంతా ఆమెను అభినందిస్తున్నారు. అనాథ పిల్లలను ఆదరిస్తున్న శ్రీలీలను ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రస్తుతం ఆమె మాస్ జాతర, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాల్లో నటిస్తోంది.

# దుస్తులు విప్పి కూర్చోమన్నాడు



బాలీవుడ్ నటి నవీనా బోలే ప్రముఖ దర్శకుడు సాజిద్ ఖాన్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. సుమారు 20 ఏళ్ల క్రితం ఒక ప్రాజెక్ట్ చర్చల సందర్భంగా సాజిద్ ఖాన్ తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హిందీ చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఒక ప్రాజెక్ట్ విషయంలో సాజిద్ ఖాన్ బృందం నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో ఆయన్ను కలవడానికి వెళ్లినట్లు ఆమె తెలిపారు. అయితే, ఆ సమావేశంలో సాజిద్ ఖాన్ తనను బట్టలు విప్పి కూర్చోమని అడిగారని నవీనా ఆరోపించారు. "ఆయన మాటలు విని ఒక్కసారిగా షాక్ అయ్యాను. ఏం చేయాలో తోచలేదు. భయంతో, నా స్నేహితులు బయట వేచి ఉన్నారని చెప్పి అక్కడి నుంచి వెంటనే ఇంటికి వచ్చేశాను" అని నవీన ఆ ఇంటర్వ్యూలో వివరించారు. ఆ సంఘటన తర్వాత తనకు సాజిద్ ఖాన్ బృందం నుంచి పలుమార్లు ఫోన్ కాల్స్ వచ్చాయని, కానీ తాను స్పందించలేదని నవీన పేర్కొన్నారు. ఆ రోజు జరిగిన ఘటనతో మళ్లీ జీవితంలో సాజిద్ ఖాన్‌ను కలవకూడదని నిశ్చయించుకున్నట్లు ఆమె తెలిపారు. మహిళా నటుల పట్ల సాజిద్ ఖాన్ ప్రవర్తన సరిగా ఉండదనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.

# సమంతని రెచ్చగొడుతున్నారా..?



అక్కినేని మూడో తరం వారసుడు నాగ చైతన్య తొలుత సమంతని ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లు వారు బాగానే ఉన్నా ఊహించని విధంగా విడాకులు తీసుకొని పెద్ద షాక్ ఇచ్చారు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత శోభిత ధూళిపాళ్లని వివాహం చేసుకున్నాడు చైతూ. పెళ్లైనప్పటి నుండి ఈ జంట సరదాగా షికార్లు కొడుతూ వైవాహిక జీవితాన్ని ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఇక వారి ఎంజాయ్‌మెంట్‌కి సంబంధించిన ఫొటోలని కూడా అడపాదడపా షేర్ చేస్తూనే ఉన్నారు. ఈ పిక్స్‌లో సమంతకి ఇష్టమైన హ్యాష్ డాగ్‌తో పాటు శోభిత కనిపించింది. దీంతో సోషల్ మీడియాలో రచ్చ మొదలైంది. సమంతని టార్చర్ చేయాలనే చైతూ ఈ ఫోటోస్ షేర్ చేశాడని, శోభిత కూడా హ్యాష్‌తో అందుకే ఫొటో దిగిందని కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి సమంత ఎంతో ఇష్టపడి ఈ పెట్ డాగ్ తెచ్చుకుంది. చైతూ- సమంత భార్య భర్తలుగా ఉన్న సమయంలో ఈ పెట్ డాగ్‌తో వారిద్దరు సరదాగా గడిపారు. అలానే పలు ఫొటోలు దిగి వాటిని సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారు. అయితే ఇప్పుడు సమంత స్థానంలో శోభిత కనిపించడంతో సామ్ అభిమానులు ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. శోభిత పోజు చాలా అసహ్యంగా ఉందని కొందరు, ఒంటరిగా ఉన్న సమంతను ప్రశాంతంగా ఉండనివ్వకూడదనే ఇలా చేస్తున్నారా అని ఇంకొందరు ఫొటోలకి కామెంట్స్ పెడుతున్నారు.

# ఆ సమయంలో నా మూత్రం నేనే తాగా



తెలుగు, హిందీ, తమిళం ఇలా భాషతో సంబంధం లేకుండా ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి పరేశ్ రావల్ మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈయన్ను చూడగానే మనకు గుర్తొచ్చే చిత్రాల్లో శంకర్ దాదా ఎంబీబీఎస్, క్షణక్షణం, మనీ సినిమాలు ముందుంటాయి. ఈ సినిమాల్లో ఆయన విలక్షణమైన నటనతో అందరిని మెప్పించాడు. ఇక హిందీలోనూ అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం భూత్ బంగ్లా అనే హర్రర్ కామిడీ చిత్రంలో నటిస్తున్నాడు పరేశ్ రావల్. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, టాబూ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. అయితే తాజాగా పరేశ్ రావల్ ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. "ఓ చిత్రం షూటింగ్ సమయంలో కాలికి గాయం అయింది. ముంబైలోని ఓ ప్రేవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. గాయం కారణంగా ఇక నా కెరీర్ ముగిసిపోతుందని భయపడ్డాను. కానీ నటుడు అజయ్ దేవగన్ తండ్రి.. యాక్షన్ డైరెక్టర్ వీరూ దేవన్ నాకు ఓ సలహా ఇచ్చాడు. ఆస్పత్రికి వచ్చిన ఆయన.. త్వరగా గాయం నుంచి కోలుకోవాలంటే ఉదయం నీ మూత్రాన్ని నువ్వే తాగాలని సలహా ఇచ్చాడు. ఫైటర్లు అందరూ ఇదే చేస్తారని, ఇలా చేస్తే ఎటువంటి సమస్య ఉండదన్నాడు. అయితే మద్యం, మటన్ ముట్టొద్దని.. పొగ తాగడం చేయొద్దని తెలిపాడు. అతను చెప్పినట్లుగానే ప్రతి రోజు చేశా. 15 రోజుల్లో గాయం నయమైపోయింది.. ఎక్స్ రే రిపోర్ట్ డాక్టర్లు చూసి ఆశ్చర్యపోయారు. సాధారణంగా ఆ గాయం తగ్గాలంటే రెండు నుంచి రెండున్నర నెలల సమయం పడుతుందని వైద్యులు చెప్పారు" అని పరేశ్ రావల్ వివరించాడు. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999